(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 238 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 08-06 - 2026 పేజీలు : 6 Digital Edition



## తెలంగాణ హక్కులు ఏపీకి తాకట్టు

**చంద్రబాబు ఆనందం కోసం నీటి వాటాల్లో రేవంత్ రాజీ**

**గోదావరి-కావేరి అనుసంధానంతో రాష్ట్రానికి తీవ్ర నష్టం : మాజీ మంత్రి హరీశ్‌రావు**

హైదరాబాద్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి మెప్పు కోసం తెలంగాణ నీటి వాటాలను సీఎం రేవంత్‌రెడ్డి తాకట్టు పెడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరి, కృష్ణా జలాల వాటాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తప్పు పట్టారు. 2లో



## కోటి కోట్లకు చేరువలో మస్క్

అపర కుబేరుడు ఈలన్ మస్క్.. ఆధునిక చరిత్రలో ఏ మానవుడూ అందుకోలేని మైలురాయి దిశగా వేగంగా ప్రయాణిస్తున్నారు! ప్రపంచంలోని అత్యంత సంపన్నుల ఆస్తుల విలువలను లెక్కించి ర్యాంకింగులు ఇచ్చే 'ఫోర్బ్స్' గణాంకాల ప్రకారమైతే ఆయన ఆస్తుల నికర విలువ మన కరెన్సీ ప్రకారం ఇప్పటికే రూ.75 లక్షల కోట్లకు పైమాటే! దీనికితోడు ఇన్నాళ్లుగా ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా ఉన్న ఆయన 'స్పేస్ ఎక్స్' కంపెనీ వచ్చే శుక్రవారం..

# రాష్ట్రాభివృద్ధికి కిషన్‌రెడ్డే అడ్డు

## బీజేపీలో ఉండి ఇంకోపార్టీ సహకారం తీసుకుంటున్నాడు

### గతంలో ఇలాచేస్తేనే ఆయన్ని ప్రజలు ఓడించారు



**బీజేపీలో ఉండి ఇంకోపార్టీ సహకారం తీసుకుంటున్నాడు**

**గతంలో ఇలాచేస్తేనే ఆయున్ని ప్రజలు ఓడించారు**

**రాష్ట్రంపట్ల బాధ్యత లేనట్టే వ్యవహరిస్తున్నారు**

**ఈనెల 15 తర్వాత ఆయన సంగతి చెప్తా:**

**ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి**

**'ఎంఎంసీ' పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు**

**-సీఎం శంకుస్థాపనలు**

రాష్రాభివృద్ధికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మోకాలడ్డుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అహ్మదాబాద్‌లో సబర్మతీ రివర్ ఫ్రంట్, ఢిల్లీలో యమునా రివర్ ఫ్రంట్, యూపీలో గంగానది రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసుకుంటున్నారనీ, తెలంగాణలో మూసీ నదిని ప్రక్ష్?ళన చేస్తామంటే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని తెలిపారు. 2లో



## 15 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం

హైదరాబాద్, జూన్ 7 :

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి సెలవులను విద్యాశాఖ మరో మూడు రోజులు పొడిగించింది. షెడ్యూల్ ప్రకారం 2026-27 విద్యా సంవత్సరం ఈనెల 12 నుంచి ప్రారంభం కావాల్సి ఉంది. కాగా, తాజా పొడిగింపుతో ఈనెల 15 నుంచి ప్రారంభమవుతుందని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. కొత్త విద్యా సంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. 2026-27 విద్యా సంవత్సరంలో మొత్తం 227 పనిదినాలున్నాయి. ఫార్మెటివ్ అసెస్మెంట్ (ఎఫ్‌ఏ-1) పరీక్షలు జూలై 31 నుంచి, ఎఫ్‌ఏ-2 పరీక్షలు సెప్టెంబరు 21 నుంచి, సమ్మేటివ్ అసెస్మెంట్ (ఎస్‌ఏ-1) పరీక్షలు అక్టోబరు 1- 9 మధ్య, ఎస్‌ఏ-2 పరీక్షలు వచ్చే ఏడాది ఏప్రిల్ 9- 19 మధ్య ఉంటాయి.




# చదువే..కొలువేది

**ప్యూన్ పోస్టులకు క్యూకడుతున్న గ్రాడ్యుయేట్లు, ఇంజినీర్లు, పీహెచ్‌డీ అభ్యర్థులు**

**ఉద్యోగ మార్కెట్‌లో భారీ సంక్ష?ోభం... భయపెడుతున్న నిరుద్యోగం**

**సుప్రీంకోర్టు తాజా తీర్పు నేపథ్యంలో చర్చనీయాంశం..**

**ఆందోళనలో యువతరం**

**కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు**

న్యూఢిల్లీ : 'డిగ్రీ ఉంటే భవిష్యత్తు బాగుంటుంది' అన్నది ఒకప్పటి మాట. అయితే ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆ డిగ్రీలు కూడా యువతకు ఉద్యోగాలు కల్పించలేకపోతున్నాయి. సుప్రీంకోర్టు తాజా తీర్పు నేపథ్యంలో చదువుకున్న యువతలో నిరుద్యోగం, ఉద్యోగాల కొరత, ఉపాధి విధానాల వైఫల్యం మళ్లీ చర్చనీయాంశంగా మారాయి. 2లో



## నువ్వు ఎంత రెచ్చగొట్టిన నేను తొందరపడను..

**సీఎంకి కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్**

హైదరాబాద్, జూన్7 : సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అంశం మీద ఎక్కడ చర్చ పెడదామో చెప్పాలని సవాల్ విసిరారు. ఆయన తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరని హెచ్చరించారు. 2లో

## నువ్వు ఎంత రెచ్చగొట్టిన నేను తొందరపడను.. సీఎంకి కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్

హైదరాబాద్, జూన్7 : సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అంశం మీద ఎక్కడ చర్చ పెడదామో చెప్పాలని సవాల్ విసిరారు. ఆయన తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరని హెచ్చరించారు. పొలిమేరకు రాకుండా తనను అపేటోడు ఇంకా తెలంగాణలో పుట్టలేదని చెప్పుకొచ్చారు. ఈరోజు (ఆదివారం) హైదరాబాద్ బీజేపీ ప్రధాన కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

తాను రేవంత్‌రెడ్డిలాగా పది పార్టీలు మారలేదని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తన పుట్టుక, చావు రెండు బీజేపీలోనే ఉంటాయని తెలిపారు. తానెంటో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసునని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి ఎంత రెచ్చగొట్టిన తాను తొందరపడనని అన్నారు. అన్నింటికి సమయమే సమాధానం చెబుతోందని పేర్కొన్నారు. ఆయన తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ముందుగా అమలు చేసి తర్వాత తన గురించి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. దళితులు, బీసీలు రేవంత్‌రెడ్డి ఇంటికి వచ్చి ధర్నాలు చేస్తారని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

## కోటి కోట్లకు చేరువలో మస్క్

అపర కుబేరుడు ఈలన్ మస్క్.. ఆధునిక చరిత్రలో ఏ మానవుడూ అందుకోలేని మైలురాయి దిశగా వేగంగా ప్రయాణిస్తున్నారు! ప్రపంచంలోని అత్యంత సంపన్నుల ఆస్తుల విలువలను లెక్కించి ర్యాంకింగులు ఇచ్చే 'ఫోర్బ్స్' గణాంకాల ప్రకారమైతే ఆయన ఆస్తుల నికర విలువ మన కరెన్సీ ప్రకారం ఇప్పటికే రూ.75 లక్షల కోట్లకు పైమాటే! దీనికితోడు ఇన్నాళ్లుగా ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా ఉన్న ఆయన 'స్పేస్ ఎక్స్' కంపెనీ వచ్చే శుక్రవారం.. అంటే జూన్ 12న ఐపీవో (ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్)కు రాబోతోంది. అంటే షేర్ మార్కెట్లోకి రాబోతోంది. దాంట్లో ఆయనకు 50 శాతానికి పైగా వాటా ఉంది. దాని ద్వారా వచ్చే ఆదాయంతో మస్క్ ఆస్తి ట్రిలియన్ డాలర్లను దాటుతుందని.. 1.11 ట్రిలియన్ డాలర్లు అవుతుందని అంచనా. తద్వారా ఆయన ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్ అవుతారు. అంటే లక్ష కోట్ల డాలర్ల మార్కును దాటిన వ్యక్తి. మన కరెన్సీలో చెప్పాలంటే.. కోటి కోట్ల రూపాయల మార్కును దాటేస్తారు. ఇక్కడో చిన్న చిక్కుంది. డాలర్ల లెక్క ప్రకారమైతే ఆయన ట్రిలియనీర్ అవుతారు కరెక్టే. మరి అదే మన రూపాయల లెక్కలో అయితే? కోటి కోట్లకు ఇంగ్లి?షలో ప్రత్యేక పదమేమీ లేదు. జస్ట్ మల్టీ ట్రిలియనీర్ అనాలి. అదే మన సంస్కృతంలో అయితే.. లక్ష కోట్లను 'మహాపద్మం' అంటారు. రూ.10లక్షల కోట్లను 'క్షోణి' అని.. రూ.100 లక్షల కోట్లను (అంటే కోటి కోట్లను) మహాక్షోణి అంటారు. అంచేత మస్క్‌ను సరదాగా 'మహాక్షోణాధిపతి' అనొచ్చేమో!! ఆయన ఆస్తి.. ప్రపంచంలోని పలు ప్రముఖ దేశాల వార్షిక జీడీపీ కంటే ఎక్కువ. అపర కుబేరుల జాబితాలో అగ్రస్థానాల్లో ఉండే అమెజాన్ అధిపతి జెఫ్‌బెజోస్, ఒరాకిల్ వ్యవస్థాపకుడు లారీ ఎల్లిసన్, గూగుల్ సహవ్యవస్థాపకులు లారీ పేజ్, సెర్గీ బ్రిన్‌ల ఆస్తులన్నీ కలిపితేనే.. ట్రిలియన్ డాలర్ల మార్కు దాటుతుంది. అలాంటిది మస్క్ ఒక్కడి సంపదే ఇంచుమించుగా వారికి దరిదాపుల్లో ఉండడం గమనార్హం.

మస్క్ ఉండేది.. అమెరికాలోని హ్యూస్టన్ నగరంలో. అమెరికాలోని అతిపెద్ద నగరాల జాబితాలో.. న్యూయార్క్, లాస్‌ఏంజెలెస్ తర్వాత మూడోస్థానంలో ఉన్న నగరం అది. ఆ సిటీలోని మొత్తం నివాస, వాణిజ్య భవనాలన్నింటి విలువా కలిపినా కూడా.. మస్క్ సంపద కన్నా తక్కువే!! ఫోర్బ్స్ గణాంకాల ప్రకారం ప్రపంచంలోనే అత్యంత విలువైన టాప్-50 స్పోర్ట్స్ టీమ్స్ విలువ 353 బిలియన్ డాలర్లు. మస్క్ కొనదల్చుకుంటే.. ఆ టీములన్నింటినీ ట్విట్టర్‌ని కొన్నంత ఈజీగా ఎడంచేత్తో కొనేయగలరు. ఒక మిలియన్ డాలర్లంటే.. మన కరెన్సీలో రూ.9.5 కోట్లు. గంటకు రూ.9.5 కోట్ల చొప్పున రోజుకు 24 గంటలూ, ఏడాదికి 365 రోజులూ ఖర్చు పెడుతూ పోయినా సరే.. ట్రిలియన్ డాలర్లు ఖర్చు పెట్టాలంటే 100 సంవత్సరాలకు పైగా పడుతుంది. 'అరుణాచలం' సినిమాలాగా..ఆ ఖర్చు పెట్టే డబ్బు నుంచి తిరిగి ఎలాంటి ఆదాయమూ రాకపోతేనే ఆ డబ్బు ఖర్చు పెట్టడానికి వందేళ్లకు పైగా పడుతుంది. తిరిగి ఆదాయం వచ్చే లెక్కయితే.. ఇంకెన్నేళ్లు పడుతుందో..!

ఈనెల 4న ప్రచురితమైన 'ది ఎకనామిస్ట్' పత్రిక కథనం ఆధారంగా ఈ వివరాలను వెల్లడించారు. గతేడాది ఐక్యరాజ్యసమితి జనాభా నిధి (యూఎన్ఎ?ఫపీఏ) విడుదల చేసిన 'స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ 2025' నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. భారత్‌లో సగటు సంతానోత్పత్తి రేటు 1.9కి పడిపోయిందని పేర్కొంది. సాధరణంగా ఒక తరం తర్వాత వచ్చే తరంలో జనాభా సమతుల్యత దెబ్బతినకుండా స్థిరంగా ఉండాలంటే పునరుత్పత్తి రేటు 2.1గా ఉండాలి. కానీ ప్రస్తుతం భారత్‌లో ఈ రేటు 1.9కి పడిపోయింది. అంటే, జనాభాను స్థిరంగా ఉంచడానికి అవసరమైన దానికంటే భారతీయ మహిళలు సగటున తక్కువ మంది పిల్లలను కంటున్నారని అర్థం. దీనివల్ల భవిష్యత్తులో దేశ జనాభా వేగంగా తగ్గే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## 15 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం

**హైదరాబాద్, జూన్ 7 :** ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి సెలవులను విద్యాశాఖ మరో మూడు రోజులు పొడిగించింది. షెడ్యూల్ ప్రకారం 2026-27 విద్యా సంవత్సరం ఈనెల 12 నుంచి ప్రారంభం కావాల్సి ఉంది. కాగా, తాజా పొడిగింపుతో ఈనెల 15 నుంచి ప్రారంభమవుతుందని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. కొత్త విద్యా సంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. 2026-27 విద్యా సంవత్సరంలో మొత్తం 227 పనిదినాలున్నాయి. ఫార్మేటివ్ అసెస్మెంట్ (ఎఫ్ఏ-1) పరీక్షలు జూలై 31 నుంచి, ఎఫ్ఏ-2 పరీక్షలు సెప్టెంబరు 21 నుంచి, సమ్మేటివ్ అసెస్మెంట్ (ఎస్ఏ-1) పరీక్షలు అక్టోబరు 1- 9 మధ్య, ఎస్ఏ-2 పరీక్షలు వచ్చే ఏడాది ఏప్రిల్ 9- 19 మధ్య ఉంటాయి. పదో తరగతి వార్షిక పరీక్షలు 2027 మార్చిలో నిర్వహించనున్నారు. దసరా సెలవులు అక్టోబరు 10- 22 వరకు (13 రోజులు), సంకాంత్రి సెలవులు వచ్చే ఏడాది జనవరి 13- 17 వరకు (5 రోజులు) ఉంటాయని ప్రకటించారు. కొత్త విద్యా సంవత్సరంలో ప్రతి మూడో శనివారం 'నో బ్యాగ్ డే'గా ప్రకటించారు. దీని ప్రకారం మొత్తం 10 రోజులు విద్యార్థులు పాఠశాలకు బ్యాగుల్లేకుండా హాజరవ్వాలి. విద్యార్థుల్లో పుస్తక పఠనాన్ని అలవాటు చేసేందుకు ప్రత్యేకంగా ప్రతిరోజు 30 నిమిషాల సమయం కేటాయించారు. ఇందులో విద్యార్థులు వార్తాపత్రికలు, కథల పుస్తకాలు చదివేలా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రోత్సహించాలి. ఒంటిపూట బడులు వచ్చే ఏడాది మార్చి 15 నుంచి చివరి పనిదినం ఏప్రిల్ 23 వరకు నిర్వహించనున్నారు. అన్ని పాఠశాలల్లో అన్ని తరగతులకు డిజిటల్ పాఠాలు ప్రతిరోజు 20- 25 నిమిషాలు నిర్వహించనున్నామని పాఠశాల విద్యాశాఖ ప్రకటించిన అకడమిక్ క్యాలెండర్‌లో పేర్కొన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి కిషన్‌రెడ్డే అడ్డు

రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మోకాలడ్డుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అహ్మదాబాద్‌లో సబర్మతీ రివర్ ఫ్రంట్, ఢిల్లీలో యమునా రివర్ ఫ్రంట్, యూపీలో గంగానది రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసుకుంటున్నారనీ, తెలంగాణలో మూసీ నదిని ప్రక్షా?ళన చేస్తామంటే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని తెలిపారు. హైదరాబాద్ మురికి నల్లగొండ ప్రజలకు కాలుష్యమై కాటేస్తున్నదనీ, ఒక వైపు ఫ్లోరైడ్ సమస్య, రెండో వైపు మూసీ కాలుష్యం, మరోవైపు చచ్చిన శవాల కళేబరాలు నల్లగొండ జిల్లాకు కొట్టుకొస్తుంటే ఆ ప్రాంత ప్రజలు మూసీ ప్రక్షా?ళన చేయాలని కోరుతున్నారని తెలిపారు. మూసీ బాధితులకు ఇంటికి ఇల్లు, ఉపాధికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిద్దామంటే కేంద్రమంత్రి ఎందుకు ముందుకురావట్లేదని ప్రశ్నించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు అనుమతులు తేవాల్సిన బాధ్యత ఆయనకు లేదా అడిగారు. ఢిల్లీ తర్వాత రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రోరైల్ ఇప్పుడు 9వ స్థానానికి పడిపోయిందనీ, దీన్ని 122 కి.మీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపితే దాన్నికి కూడా కిషన్‌రెడ్డే అడ్డుపడుతున్నారని ఆరోపించారు.

రీజనల్ రింగ్ రోడ్డు వస్తే 360 కిలో మీటర్లు అభివృద్ధి జరుగుతుందనీ, గడిచిన రెండున్నరేండ్లలో అభివృద్ధి పనుల సహకారం కోసం 50 సార్లు ఢిల్లీకి వెళ్లి, ఐదు సార్లు ప్రధాని మోడీని కలిసినా పనులు ఆగుతున్నాయంటే దానికి కారణం కిషన్‌రేడ్డే కాదా అని ప్రశ్నించారు. మూసీకి నిధులు, మెట్రోకు అనుమతులు, రీజనల్ రింగ్ రోడ్డును నిర్మించాలన్న బాధ్యత ఈ ప్రాంత బీజేపీ నేతలకు లేదా అని అడిగారు. ఈనెల 15లోపు కేంద్రం 75 లక్ష?ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనకుంటే, అప్పుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంగతి చెప్తామని హెచ్చరించారు. తుమ్మిడి హెట్టికి సైతం ఆయనే అడ్డుపడుతున్నారనీ, మహారాష్ట్ర సీఎంకు పదిసార్లు లేఖలు రాసినా సమాధానం ఎందుకు రావట్లేదో అర్థం చేసుకోవాలన్నారు.

బీజేపీలో ఉంటూనే తెరవెనుక నుంచి మరోపార్టీ సహకారాన్ని ఆయన తీసుకుంటున్నారనీ, గతంలో ఇలా చేస్తేనే ప్రజలు ఆయన్ని ఓడించారని గుర్తుచేశారు. అభివృద్ధి పనులకు అనుమతుల కోసం కేంద్రమంత్రుల దగ్గరికి వస్తానన్నా, కిషన్‌రెడ్డి తీసుకెళ్లట్లేదనీ, కుమ్మక్కు రాజకీయాలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రి కలిసి వస్తే ఎల్బీ స్టేడియంలో ఆయనకు గండపెండేరం తొడుగుతామని చెప్పారు. ఆదివారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలోని ఉప్పల్ భగాయత్‌లో రూ.1511 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పదెకరాల్లో రూ.98 కోట్లతో నిర్మించనున్న 'ఎంఎంసీ' భవన నిర్మాణం, రూ.960 కోట్లతో ఏఓసీ సెంటర్‌లో ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణం, రూ.416 కోట్లతో టీకేఆర్ కాలేజీ జంక్ష?న్‌లో 6 లైన్ల పై ఓవర్ నిర్మాణం, రూ.37.50 కోట్లతో 100 పడకల మల్కాజిగిరి జిల్లా ఆస్పత్రి భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. పరిపాలనా సౌలభ్యం కోసమే 'క్యూర్'ను ఏర్పాటు చేశామని చెప్పారు. నల్లా కనెక్ష?న్ కావాలన్నా, ఇంటి పర్మిషన్ కావాలన్నా.. ఏదైనా అధికారిని కలవాలంటే ట్యాంక్ బండ్ దగ్గరికి పోవాల్సి ఉండేదనీ, అంతదూరం వెళ్లి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకే పాలనను వికేంద్రీకరించామన్నారు.

జోనల్ కమిషనర్‌కు ఉండే పరిధే డీసీపీకి కూడా ఉంటుందనీ, అన్ని శాఖల సమన్వయం కోసమే జీహెచ్ఎంసీని మూడుగా విభజించామని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తనకు సరైన సహకారం అందకపోవడంతో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని, ముఖ్యంగా ఉప్పల్, మల్కాజిగిరి ప్రాంతాల్లో ఆశించిన మేరకు అభివృద్ధి చేయలేకపోయానని అంగీకరించారు. గతంలో నగరంలో జీపీలు, జెడ్పీ, మున్సిపాల్టీలు, జీహెచ్ఎంసీ ఇలా నాలుగు రకాల పరిపాలనా విభాగాలు ఉండటంతో సహకారం సరిగ్గా అందక ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తయారుచేయడంతోపాటు రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికే 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను తీసుకొచ్చామని చెప్పారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపలనే దాదాపు 2100 స్క్వేయర్ కిలోమీటర్ల ప్రాంతంలో 1 కోటీ 34 లక్ష?ల జనాభా ఉందనీ తెలిపారు. వివిధ జిల్లాలు, రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చి ఇక్కడ నివసిస్తున్న వీరిందరికీ మౌలిక వసతులు కల్పిండానికి, పరిపాలనా సమన్వయం కోసం 'క్యూఆర్'గా నామకరణం చేసి జీహెచ్ఎంసీని 3 మున్సిపల్ కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 నియోజకవర్గాల్లో కంటోన్మెంట్ కారిడార్ ఎలివేటెడ్ నుంచి శామిర్‌పేట మెట్రో విస్తరణ పనులతో సహా అన్ని పనులూ పూర్తి చేస్తామన్నారు. గండిపేట నుంచి గాంధీ సరోవర్ వరకు మూసీ ఫేజ్1 మొదటి విడతగా పని చేస్తున్నామనీ, ఫేజ్ 2లో నాగోల్ నుంచి గౌరెల్లి వరకు 100 రోజుల్లో మూసీ ప్రక్ష?ళన పనులను ప్రారంభిస్తామని చెప్పారు.

## చదువే..కొలువేది?

న్యూఢిల్లీ : 'డిగ్రీ ఉంటే భవిష్యత్తు బాగుంటుంది' అన్నది ఒకప్పటి మాట. అయితే ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆ డిగ్రీలు కూడా యువతకు ఉద్యోగాలు కల్పించలేకపోతున్నాయి. సుప్రీంకోర్టు తాజా తీర్పు నేపథ్యంలో చదువుకున్న యువతలో నిరుద్యోగం, ఉద్యోగాల కొరత, ఉపాధి విధానాల వైఫల్యం మళ్లీ చర్చనీయాంశంగా మారాయి. దేశంలోని మోడీ పాలనలో చదువుకున్న యువత అనుభవిస్తున్న కఠిన పరిస్థితులకు ఇది అద్దం పడుతున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

మోడీ సర్కారుపై విమర్శలు

దేశ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించటంలో కేంద్రంలోని మోడీ సర్కారు పూర్తిగా విఫలమైంది. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే దానిని విస్మరించిందని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 'స్కిల్ ఇండియా', ?'మేకిన్ ఇండియా', 'స్టార్టప్ ఇండియా' వంటి కార్యక్రమాలను ప్రచారం

చేసినప్పటికీ...పెద్ద సంఖ్యలో

స్థిరమైన ఉద్యోగాల సృష్టిలో ఆశించిన ఫలితాలు కనిపించలేదని వారు అంటున్నారు. ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతోందని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నప్పటికీ... చదువుకున్న యువతలో నిరుద్యోగం కొనసాగుతుండటం ఉపాధి విధానాల ప్రభావంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. లక్షలాది? మంది గ్రాడ్యుయేట్లు ప్రభుత్వంలోని గ్రూప్-డీ ఉద్యోగాల కోసం?పోటీ పడటం ఉద్యోగ మార్కెట్లో ఉన్న అసమతుల్యతకు సంకేతమని?మేధావులు, విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

?ప్రభుత్వాలు విఫలం

సుప్రీంకోర్టు తీర్పు నియామక నిబంధనలను కాపాడినప్పటికీ.. అది దేశం ఎదుర్కొంటున్న మరో పెద్ద వాస్తవాన్ని బయటపెట్టిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉన్నత విద్య చదివిన?యువతకు ఆ చదువుకు తగ్గ ఉద్యోగాలను సృష్టించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం వెనుకబడ్డాయనే విమర్శలు పెరుగుతున్నాయి. డిగ్రీలు సంపాదించిన లక్షలాది మంది యువకులు తాము కలలు కన్న ఉద్యోగాల కోసం కాకుండా ఏదో ఒక ఉద్యోగం కోసం పోటీ పడుతున్నారన్నది ఒక కఠినమైన వాస్తవమని విశ్లేషకులు వివరిస్తున్నారు.

ఏమిటీ సుప్రీంకోర్టు తీర్పు?

తక్కువ విద్యార్హత కలిగిన అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉద్యోగాలకు అధిక విద్యార్హత కలిగిన వారు పోటీ పడకూడదని ఇటీవల సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఒక బ్యాంక్ అటెండెంట్ ఉద్యోగం కోసం తన డిగ్రీని దాచిపెట్టిన అభ్యర్థి కేసులో ఈ తీర్పు వెలువడింది. ఇలా చేయడం ద్వారా నిజంగా అర్హులైన వారికి అవకాశాలు దూరమవుతాయని కోర్టు పేర్కొంది. నియామకాల పరంగా ఈ తీర్పు సమంజసంగానే కనిపించినప్పటికీ.. ఇది మరో కీలక ప్రశ్నను ముందుకు తెచ్చింది. ఇంజినీర్లు, ఎంబీఏలు, పీహెచ్‌డీలు చేసిన వారు ఎందుకు ప్యూన్, స్వీపర్ ఉద్యోగాలకు దరఖాస్తు చేస్తున్నారు? అనేదే అసలైన ప్రశ్న.భారీ స్థాయిలో చదువుకున్న నిరుద్యోగం

ప్యూన్ పోస్టులకు లక్ష?ల దరఖాస్తులు

గత కొన్నేండ్లలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో వెలువడిన పలు ఉద్యోగ నియామక ప్రకటనలు ఈ వాస్తవాన్ని బయటపెట్టాయి. గతేడాది ఏప్రిల్‌లో రాజస్తాన్‌లో 53,749 ప్యూన్ పోస్టులకు గానూ 24.76 లక్ష?లకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఇందులో పీహెచ్‌డీ హోల్డర్లు, ఎంబీఏ, లా గ్రాడ్యుయేట్లు, సివిల్ సర్వీసులకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఉన్నారు. ఎస్ఎస్‌సీ ఎంటీఎస్ పోస్టులకు 55 లక్ష?లకు పైగా అభ్యర్థులు పోటీ పడ్డారు. ఇందులోనూ గ్రాడ్యుయేట్లు, ఇంజినీర్లు, పోస్టుగ్రాడ్యుయేట్లు ఉన్నారు. ఇక బీహార్, తమిళనాడు, యూపీ, పశ్చిమ బెంగాల్‌లో కూడా ఇంజినీర్లు, పీజీ విద్యార్థులు.. స్వీపర్, వాచ్‌మన్, పారిశుధ్య కార్మికుల పోస్టులకు దరఖాస్తు చేసిన ?సందర్భాలూ ఉన్నాయి.

## తెలంగాణ హక్కులు ఏపీకి తాకట్టు

హైదరాబాద్:

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి మెప్పు కోసం తెలంగాణ నీటి వాటాలను సీఎం రేవంత్‌రెడ్డి తాకట్టు పెడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరి, కృష్ణా జలాల వాటాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తప్పు పట్టారు. పాలమూరు-రంగారెడ్డికి 90 టీఎంసీలు, డిండి ప్రాజెక్టుకు 20 టీఎంసీల నీటికి ఏపీ ఎన్‌వోసీ ఇస్తే పోలవరం ప్రాజెక్టుకు అనుకూలమని చెప్పడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దీని వల్ల అత్యధికంగా పాలమూరు జిల్లాకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. "పాలమూరుకు కేటాయించిన 90 టీఎంసీల్లో 45 మైనర్ ఇరిగేషన్, 45 డైవర్షన్ లో వచ్చేవి. పాతవి 811, కొత్తగా బ్రిజేష్ ట్రిబ్యునల్ చెప్పిన 194 కలిపితే 1005 టీఎంసీలు పున:పంపిణీ కింద సంక్రమిస్తాయి. అలాగే మరో45 టీఎంసీల నీటిని తెలంగాణకు ఇచ్చే విషయం ట్రిబ్యునల్ తేల్చబోతున్నది. మొత్తంగా 1050లో కనిష్టంగా 700 టీఎంసీలు రాబోతున్నాయి. ముఖ్యమంత్రి మాత్రం 90 టీఎంసీలకు ఎన్ఓసీ ఇవ్వండి అన్ని నీళ్లు విడిచిపెట్టుకుంటం అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల నీటి వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరగనుంది" అని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరిలో కేటాయించిన 968 టిఎంసీలు, కృష్ణాలో రానున్న 1050 టీఎంసీల నీటికి సంబంధించిన ప్రాజెక్టుల క్లియరెన్స్ పూర్తయిన తర్వాతనే నదుల అనుసంధానం ప్రక్రియ గురించి మాట్లాడాలన్నారు.

గతంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశాల్లో తాము కావేరి అనుసంధానానికి అనుకూలమనీ, అయితే ఇచ్చంపల్లి లేదా, సమ్మక్క బ్యారేజీ ద్వారా తరలించాడానికి మాత్రమే ఒప్పుకున్నామని చెప్పారు. ఇంటర్ లింకేజిలో నీటిని తరలించే క్రమంలో స్థానిక రాష్ట్రానికి 50 శాతం వాటా ఉంటుందనీ, దాన్ని తెలంగాణకు ఇవ్వకుండా ఉండేందుకు పోలవరం నుంచి నేరుగా తరలించే కుట్రకు రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారని విమర్శించారు. కావేరి అనుసంధానంపై బీజేపీ వైఖరి వెల్లడించాలని డిమాండ్ చేశారు. మన రాష్ట్రం గుండా పోతే రూ.48వేల కోట్లు, పోలవరం బనకచర్ల ద్వారా అయితే రూ.82వేల కోట్లు ప్రాజెక్టుకు ఖర్చు అవుతుందన్నారు. ఖర్చు, నిర్వహణ ఎక్కువ అయినా కేంద్రం ఏపీ ప్రయోజనాల కోసమే మొగ్గు చూపుతున్నా తెలంగాణకు చెందిన బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో ఉన్న 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు పోరాడాలని సూచించారు. పోలవరం కావేరీ లింక్‌ను వ్యతిరేకిస్తూ ఢిల్లీలో ధర్నాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల పక్ష?ం ఏర్పాటు చేయడంతో పాటు అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేయాలని సూచించారు. ఏపీ నీటి దోపిడిపై ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.

?301 టీఎంసీల నష్టం...

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నీటి విధానం వల్ల గోదావరి, కృష్ణాలో మొత్తం 301 టీఎంసీలు నష్ట పోతామని హరీశ్‌రావు అన్నారు. "గోదావరి నీటి వాటా 968 టీంసీలో 828 టీఎంసీలకు టెక్నికల్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) అనుమతించింది. మరో 139 టీఎంసీల అనుమతులు పెండింగ్ లో ఉన్నాయి. ఒక్కసారి పోలవరం-కావేరి లింక్ అయిన తర్వాత గోదావరిపై తెలంగాణ ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులను కేంద్రం అనుమంతించదు. పెండింగ్ అనుమతుల 139 టీఎంసీలు, ఇంటర్ లింకింగ్ డైవర్షన్ లో వచ్చే 74టీఎంసీలు కలిపి మొత్తం 211, కృష్ణాలో మరో 90 టీఎంసీలు నష్ట పోవాల్సి వస్తుంది. కేడబ్ల్యూడీటీ ముందు రెండు రాష్ట్రాలు నీటి వాటాలపై తమ వాదనలు ఇప్పటికే వినిపించాయి. త్వరలో అవార్డు రానున్న సందర్భంలో తెలంగాణ తొందరపడి పాలమూరుకు ఎన్‌వోసీ ఇస్తే పోలవరానికి ఒప్పు కోవడమంటే కృష్ణాలో 90 టీంసీలపై హక్కులు కోల్పోవాల్సి ఉంటుంది" అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. గోదావరి కావేరీ లింక్ ప్రాజెక్టుకు, పాలమూరుకు లింక్ పెట్టడమంటే తెలంగాణ జల హక్కులను కాలరాయడమే అవుతుందన్నారు. ?

## యువ కవి కొమ్ము.రవి,కి రాజమండ్రిలో ఘన సన్మానం



బోనకల్ జూన్ 07 ప్రజావేదిక ప్రతినిధి.

శ్రీ కళావేదిక అంతర్జాతీయ సాహితి సేవా సంస్థ ,చైతన్య సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ,రాజమహేంద్రవరం లో తెలుగు భాష, సంస్కృతి, వైభవం, సాహిత్యం, కళలు, తెలుగు సాంప్రదాయాలు వైభవం లో భాగంగా జూన్ 6,7 -2026 జరుగుతున్న 7 వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన యువ కవి కొమ్ము.రవి,కార్యక్రమంలో పాల్గొని కవితా గానం చెయ్యటం జరిగింది.

ఈ కార్యక్రమునకు దేశ, విదేశాల నుండి కవులు,కళాకారులు ,రాజకీయ ప్రముఖులు, విద్యావేత్తలు పాల్గొని సభలను విజయవంతం చెయ్యటం జరిగింది. ప్రదర్శన అనంతరం గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ అధినేత కే.వి.వి సత్యనారాయణరాజు(చైతన్య రాజు) శ్రీ శ్రీ కళావేదిక సి. ఈ. ఓ కళారత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్,జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం ఇతర ప్రముఖులు తో తెలంగాణ రాష్టం ముష్టికుంట్ల చెందిన యువ కవి కొమ్ము.రవి ని ఘనంగా సన్మానించటం జరిగింది.

## ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా తగ్గించాలి..

-సర్పంచ్ గుగులోత్ ప్రేమలత.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జూన్ 7.



బయ్యారం మండలంలోని నర్సాతండా పంచాయతీలో పర్యావరణ పరిరక్షణపై ఆదివారం సర్పంచ్ గుగులోత్ ప్రేమలత మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్రమైన హాని కలగడమే కాకుండా దీని వలన తెలియకుండానే క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, ప్రత్యామ్నాయంగా మోదుగు ఆకులతో తయారు చేసిన ఇస్తార్లను, పేపర్ గ్లాసులు వినియోగించాలని సూచించారు.ఇవి పర్యావరణానికి హానికరం కానివని, ఆరోగ్యపరంగా కూడా మేలు చేస్తాయని తెలిపారు.గ్రామంలో టీ గ్లాసులు,వాటర్ గ్లాసులు, ప్లాస్టిక్ ప్లేట్లు, కవర్లు వంటి ప్లాస్టిక్ వస్తువులను వాడకాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థులంతా కలిసి కలిసిరావాలన్నారు.గ్రామస్తుల సహకారంతో పంచాయతీని అభివృద్ధి పదంలో తీసుకెళ్తామన్నారు.

## రాహుల్ 'ఆర్థిక సునామీ' వ్యాఖ్యలను ఖండించిన తుమ్మల శ్రీనివాస్.



బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జూన్ 7.

దేశంలో త్వరలో 'ఆర్థిక సునామీ' రాబోతోందని,ప్రభుత్వం ఎమర్జెన్సీ తరహా పరిస్థితులను ప్రకటించవచ్చని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు తీవ్రంగా ఖండించారు.ఇవి కేవలం ప్రజల్లో భయాన్ని సృష్టించే ప్రయత్నాలని,భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ సవాళ్లను తట్టుకుని పటిష్ఠంగా ఉందని స్పష్టం చేశారు.గతంలో దేశాన్ని ఆర్థిక ఒత్తిళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ కాపాడిన వ్యవస్థలను బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని రాహుల్ ఆరోపించారు.రాహుల్ వ్యాఖ్యలు తప్పు మాత్రమే కాదు,ఇది కచ్చితంగా ప్రజల్లో భయాన్ని వ్యాప్తి చేయడమేనని తుమ్మల శ్రీనివాస్ విమర్శించారు.గత దశాబ్ద కాలంలో ఆర్థిక,రక్షణ వ్యవస్థలను బీజేపీ బలోపేతం చేసిందని గుర్తు చేశారు.పెరుగుతున్న విద్యుత్ వినియోగం,వాహన అమ్మకాలు,ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం,భారీ విదేశీ మారక నిల్వలు వంటివి దేశ ఆర్థిక పటిష్టతకు నిదర్శనమని శ్రీనివాస్ పేర్కొన్నారు.సునామీ 2013లో వచ్చిందని ఇప్పుడు కాదని వ్యంగ్యంగా అన్నారు.కాంగ్రెస్ ఈ దేశంలో వినాశనాన్ని సృష్టిస్తే,బీజేపీ దృఢంగా ముందుకు సాగుతోందని అన్నారు.రాహుల్ గాంధీకి ఆయన నాయనమ్మ ఇందిరా గాంధీ విధించిన 1975 ఎమర్జెన్సీని గుర్తులేదా అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్నారని వారు తెలిపారు.రాహుల్ పదేపదే ఇలాంటి హెచ్చరికలు చేస్తూ దేశంలో అస్థిరత సృష్టించాలని చూస్తున్నారని తుమ్మల శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు.

## మహిళాభ్యున్నతికై అంబేద్కర్ కృషిని కొనసాగిద్దాం...

బోనకల్ జూన్ 07 ప్రజావేదిక ప్రతినిధి:

బోనకల్ మహిళల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన కృషిని అభ్యుదయ వాదులు కొనసాగించాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం స్థానిక సి.పి.ఎం కార్యాలయంలో మహిళాభ్యున్నతి – అంబేద్కర్ కృషి అనే అంశంపై స్టడీ సర్కిల్ జరిగింది. కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. అంబేద్కర్ ప్రపంచ మేధావి, సామాజిక శాస్త్రవేత్త కాగా కేవలం దళిత నాయకుడిగా చూస్తూ దళిత వాడల్లో ఆయన విగ్రహాలు పెట్టడం తప్పన్నారు. అంబేద్కర్ అంటే రిజర్వేషన్ మాత్రమే గుర్తుకు రావడం అంటే ఆయనను సంపూర్ణంగా అధ్యయనం చేయకపోవడం వల్ల జరిగే లోపం అన్నారు. జాతీయ నేతల్లో సమగ్ర దేశాభివృద్ధి, అణచివేత, పీడన, మూఢత్వం, అసమానతలన్నింటిపైనా తనదైనశైలిలో పరిష్కారాలు సూచించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఓ సమాజం ఎంతగా అభివృద్ధి చెందింది అన్నది ఆ సమాజంలో స్త్రీల పరిస్థితిని బట్టి అంచనా వేయాలన్న మేధావి అంబేద్కర్ అన్నారు. స్త్రీలు హక్కులు, అభ్యున్నతి కోసం పరిష్కారం చెప్పడమే కాకుండా హిందూ కోడ్ బిల్లు రూపొందించారని గుర్తు చేశారు. ఆ



బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందనందున నిరసనగా న్యాయశాఖ మంత్రి పదవికి ఏకంగా రాజీనామా చేసిన ధీశాలి అన్నారు. ప్రపంచ పార్లమెంటరీ చరిత్రలో ఇది అరుదైన ఘట్టం అన్నారు.మహిళా విద్య, రాజకీయ, ఆర్థిక అవకాశాలు, సమాన పని, వేతనాలు, ప్రసూతి సెలవులు, గర్భిణీ స్త్రీలకు రక్షణ, ఆస్తి హక్కు, వారసత్వపు హక్కు, దత్తత హక్కు, సమాన గౌరవం కోసం చట్టాలు రూపొందించి పార్లమెంట్ లో వాటి ఆమోదం కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ కు భారతదేశంలో మహిళలు ఋణపడి ఉంటారన్నారు. బోధించు-సమీకరించు-పోరాడు అన్న అంబేద్కర్ పిలుపు వింటే కేవలం దళితుల కోసం మాత్రమే కాకుండా భారత దేశం సమగ్ర అభివృద్ధి కోసం అంబేద్కర్ సూచించిన విషయాల్లో యువత, మహిళలు ముందుండి పోరాడాలన్నారు. మహిళలు చదువుకుని చైతన్యం పొంది పోరాటాల్లో భాగస్వామ్యం వహిస్తే మెరుగైన సమాజం ఏర్పడడం ఖాయమని తెలిపారు. చదువుకున్న తల్లి పిల్లల పెంపకంలో ఆడా,మగా సమానంగా పెంచుతుందని, బానిస, మత ఛాందస భావాలను మెదళ్ళకు నుండి సమూలంగా ప్రక్షాళన చేసి సమగ్రంగా, చైతన్యవంతంగా ఆలోచింపజేసే భావి భారత పౌరులను తయారు చేయగలుగుతుంది న్నారు. మత ఛాందసం, పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టించే టీవీ సీరియల్స్ వల్ల మహిళలే మహిళలకు శత్రువులన్నట్లు పరిస్థితి ఉందన్నారు. మహిళలు చైతన్యం పెంచుకుని అభ్యుదయ శక్తులతో కలిసి సమాజంలో మత ఛాందసం, మూఢత్వం, మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు సంపూర్ణంగా చెక్ పెట్టేందుకు పోరాటాలలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షులు జొన్నలగడ్డ సునీత, కృష్ణవేణి, సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ , వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, సిఐటియు మండల నాయకులు గుగులోత్ నరేష్, బూర్గుల అప్పాచారి, కుక్కల కోటేశ్వరరావు, బొప్పాల రమేష్, అజెయ్ కుమార్, జయరాజ్, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాధులను అరికట్టవచ్చు.

-తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.

చింతకాని జూన్ 7 ప్రజా వేదిక ప్రతినిధి.

చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభ పరిసరాలు పరిశుభ్రత మరియు డస్ట్ బిన్నులు అవగాహన సదస్సు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు, గ్రామ సెక్రెటరీ ఉమారాణి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ...పరిసరాల పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదు, ప్రతి ఒక్క పౌరుడి ప్రాథమిక విధి. మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాధులను అరికట్టవచ్చు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యానికి, సుఖమయ జీవితానికి పునాది.**పరిసరాల పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలు**వ్యాధుల నివారణలో పరిసరాలు శుభ్రంగా ఉంటే దోమలు, ఈగలు వృద్ధి చెందవు. దీనివల్ల డయేరియా, మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తపడవచ్చు.మంచి ఆరోగ్యం కలుషితమైన గాలి, నీరు వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చు.

పర్యావరణ పరిరక్షణ భాగంగా చెత్తాచెదారం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా ప్రకృతిని, భూమిని సురక్షితంగా ఉంచుకోవచ్చు. తెలియపరిచారు.గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు మరియు



ఇంటింటికీ చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాయి. దీనిలో భాగంగా ఇళ్ల వద్ద తడి, పొడి, హానికర చెత్తను వేరుచేయడానికి నాలుగు రకాల డస్ట్ బిన్లను అందించే విధానం అమల్లోకి వచ్చింది.డస్ట్ బిన్ రంగులు వాటి ఉపయోగం గ్రామాల్లో తడి, పొడి చెత్తను గుర్తించి వేరు చేయడానికి కింది నాలుగు రకాల డస్ట్ బిన్లను అందుబాటులోకి తీసుకొని వచ్చి ఉన్నారు ఆకుపచ్చ రంగు డస్ట్ బిన్ గురించి దీనిని తడి చెత్త (వంటగది వ్యర్థాలు, కూరగాయల తొక్కలు, మిగిలిన ఆహారం) వేయడానికి ఉపయోగిస్తారు.నీలం రంగు డస్ట్ బిన్దీనిని పొడి చెత్త (ప్లాస్టిక్ కవర్లు, కాగితం, అట్టపెట్టెలు, గాజు వస్తువులు) వేయడానికి ఉపయోగిస్తారు.ఎరుపు రంగు డస్ట్ బిన్ దీనిని ప్రమాదకర వ్యర్థాలు (ఎక్స్పైరీ అయిన మందులు, బ్యాటరీలు, రసాయన డబ్బాలు) వేయడానికి వాడతారు.

నలుపు రంగు డస్ట్ బిన్: దీనిని గృహ సంబంధిత పారిశుద్ధ్య వ్యర్థాలు (డైపర్స్, శానిటరీ ప్యాడ్స్, బ్లేడ్లు) వేయడానికి ఉపయోగిస్తారు.ప్రభుత్వం నుండి సహాయంస్వచ్ఛ భారత్ మిషన్ మరియు స్థానిక పంచాయతీరాజ్ శాఖల ద్వారా ప్రతి ఇంటికి ఈ నాలుగు డస్ట్ బిన్ల కిట్ను పంపిణీ చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి.ఈ బిన్ లలోని చెత్తను సేకరించడానికి స్థానిక పంచాయతీ సిబ్బంది ప్రత్యేక వాహనాలను ట్రాక్టర్ల ద్వారా గ్రామాల్లో తిప్పుతారు. ఏ సమస్యలో ఉన్న గ్రామ సర్పంచికి తెలియపరిచి తగిన సమయంలోనే పరిష్కారం చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గ్రామ సెక్రెటరీ ఉమారాణి, అంగన్వాడి టైడ్ సూపర్వైజర్ సత్యవతి,అంగన్వాడి టీచర్ నాగ సీతారత్నం,వార్డు సభ్యులు చాపల మడుగు మధు, గోగుల నరసింహారావు, గ్రామ ప్రజలు, యువతీ యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు తీసుకుని ఇవ్వకుండా తిరుగుతున్న వ్యక్తి ఇంటి ఎదుట బాధితుల ఆందోళన.


బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జూన్ 7.

బయ్యారం మండల కేంద్రంలోని కైరంకొండ గణేష్ 200 మంది గ్రామస్తుల దగ్గర నుండి సుమారు తొమ్మిది కోట్ల రూపాయలు తీసుకొని అ డబ్బులను ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని ఆదివారం గణేష్ ఇంటి ఎదుట బాధిత మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కూలి నాలి చేసుకుంటూ జీవనం గడుస్తున్న మా నుండి వడ్డీల ఆశ చూపి డబ్బులు తీసుకుని ఇవ్వడం లేదని,మా డబ్బులు తీసుకొని ఇవ్వకుండా కిరాణా వ్యాపారం చేసుకుంటున్నాడని



మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులు అడగబోతే 100 కు ఫోన్ చేసి ఇబ్బంది పెడుతున్నట్లు వారు తెలిపారు.అప్పులు ఇచ్చి మానసికంగా మనోవేదనకు గురై నలుగురు మృత్యువాత పడినట్లు ఆరోపించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మా డబ్బులు మాకు ఇప్పించాలని వేడుకున్నారు.లేదంటే ప్రాపర్టీని అమ్మి మాకు డబ్బులు సెటిల్ చెయ్యాలని డిమాండ్ చేశారు.విషయం తెలిసిన ఎస్ఐ ప్రశాంత్ బాబు తమ సిబ్బందితో సంఘటన ప్రాంతానికి చేరుకొని బాధిత మహిళలకు నచ్చచెప్పి స్టేషన్ కు తరలించారు.దీనిపై ఎస్ఐ ప్రశాంత్ బాబుని వివరణ కోరగా విషయాన్ని సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని ఎస్ఐ తెలిపారు.

## అబ్బూరి వారి పంచే కట్టు వేడుకల్లో పాల్గొన్న తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.



**చింతకాని జూన్ 07 ప్రజా వేదిక ప్రతినిధి.**

చింతకాని మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన గ్రామ ఉప సర్పంచ్ అబ్బూరి మహేశ్ – శైలజ దంపతుల ఏకైక కుమారుడు శ్రీపద్ పంచెకట్టు వేడుకలు ఆదివారం కోదుమూరు జ్యోతి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పాల్గొని చిన్నారులను అక్షింతల వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, తిర్లాపురం గ్రామం ఉప సర్పంచ్ గోగుల నాగమణి భర్త నరసింహారావు, ఉదయ్, మరీదు రాము, చాపలమడుగు సైదులు, ఐతం సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

## 100 కె.వి విద్యుత్ ట్రాన్సఫర్మ్ ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు.




**నేలకొండపల్లి జూన్ 7 ప్రజా వేదిక న్యూస్**

కొత్త కొత్తూరు గ్రామంలో లోవోల్టేజ్ విద్యుత్ సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతుండగా ఈ సమస్యను తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ద్రుష్టికి తీసుకవేళ్ళగా వెంటనే మంత్రి కొత్త కొత్తూరు గ్రామానికి 100 కె.వి ట్రాన్స్ఫారం ను మంజూరి చేయించినారు. విద్యుత్ ఏ ఈ రవి, వెంటనే పనులు ప్రారంభచేయించి త్వరగా ట్రాన్స్ఫార్మర్ ను గ్రామంలో అమర్చినారు. ఈ రోజు నూతన ట్రాన్స్ఫార్మర్ ను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సర్పంచ్ మాలోత్ కళావతి ప్రారంభచిన్నారు. ఈ కార్యక్రమం ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, వార్డ్ మెంబెర్స్ బొల్లగాని వెంకటరామారావు, గుగులోత్ వెంకటి, ఠాగూర్ రాంసింగ్, విద్యుత్ ఏఈ జి రవి, ఎస్ ఎల్ ఐ రమేష్ బాబు, ఎల్ ఐ సత్యనారాయణరెడ్డి, జేఎల్ఎం సతీష్, సురేష్, అన్మాన్ రామకృష్ణ, గ్రామస్తులు మాలోత్ అయోధ్య రామయ్య, రావేళ్ళ జ్యోతిబాస్, వల్లాల కృష్ణ,రావేళ్ళ కోటేశ్వరరావు, చావా వెంకటేశ్వరావు,రావేళ్ళ తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చయతాంబులాల వేడుకకు హాజరైన బచ్చలకూరి నాగరాజు.



**నేలకొండపల్లి జూన్ 7 ప్రజా వేదిక న్యూస్**

కొరట్లగూడెం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగుల్ పాషా ఽ హుస్సేన్ బి దంపతుల. కుమార్తె నిశ్చయతాంబులాల వేడుకకు ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూర నాగరాజు,హాజరై హసీనా ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోరట్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి సుబ్బారావు,షేక్ లాల్ పాషా, షేక్ మహబూబ్ పాషా ,గడిపల్లి నవీన్ , షేక్ సోహేల్ తదితరులు పాల్గొన్నారు.

# పలు పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.

**బోనకల్ జూన్ 07 ప్రజావేదిక ప్రతినిధి**

ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలంలో ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మండల వ్యాప్తంగా కోట్లాది రూపాయల నిధులతో చేపట్టనున్న పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేస్తూ, అభివృద్ధి పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు.నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభం

మండలంలోని ఎడవల్లి లక్ష్మీపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (చీ.=.జు.+.ూ) నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. సుమారు రూ. 20 లక్షల వ్యయంతో సర్వాంగ సుందరంగా నిర్మించిన ఈ భవనం ద్వారా గ్రామస్తులకు పరిపాలనను మరింత చేరువ అవుతుందని అన్నారు. నాణ్యమైన విద్యుత్ కోసం సబ్ స్టేషన్

రైతులకు, గృహ మరియు వాణిజ్య అవసరాలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్‌ను అందించే దిశగా ఎడవల్లి గ్రామంలో నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. రూ. 3.15 కోట్ల వ్యయంతో ఈ సబ్ స్టేషన్‌ను నిర్మించనున్నారు. ముదిగొండ మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం రూ. 25 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ఈఆర్వో (జు=ూ) కార్యాలయానికి ఆయన శంకుస్థాపన చేశారు.రహదారుల విస్తరణ.. రవాణాకు మహర్దశ



ముదిగొండ మండల పరిధిలో రవాణా రంగాన్ని బలోపేతం చేసేందుకు, గ్రామీణ ప్రాంతాల మధ్య కనెక్టివిటీ పెంచేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. అందులో భాగంగా పలు కీలక రహదారుల నిర్మాణ, విస్తరణ పనులకు డిప్యూటీ సీఎం కొబ్బరికాయ కొట్టారు. అందులో భాగంగా ఎడవల్లి నుంచి తల్లంపాడు వరకు రహదారి విస్తరణ పనులు. ఎడవల్లి నుంచి లక్ష్మీపురం మీదుగా తెల్దారుపల్లి వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.రూ. 33 కోట్లతో జాతీయ రహదారుల అనుసంధానం

ఈ పర్యటనలో అత్యంత కీలకమైన జాతీయ రహదారుల అనుసంధాన ప్రాజెక్టు పనులను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఎన్.హెచ్ 365ఏ (కోదాడ-ఖమ్మం-కురివి), ఎన్.హెచ్ 365బీబీ (సూర్యాపేట-అశ్వారావుపేట) జాతీయ రహదారులను అనుసంధానం చేసేలా రూ. 33 కోట్ల భారీ నిధులతో చేపట్టనున్న పనులకు ఆయన లాంఛనంగా శంకుస్థాపన చేశారు. ఈ రహదారుల అభివృద్ధితో ఈ ప్రాంత వాసుల రవాణా కష్టాలు శాశ్వతంగా తీరడమే కాకుండా, పారిశ్రామికంగా, వ్యవసాయ పరంగా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ముదిగొండ మండల కేంద్రంలో 50 పడకలతో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణ పనులను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. నిర్మాణ పనులలో ఎక్కడ అలసత్వం ప్రదర్శించరాదని అన్నారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా ఛైర్మెన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల్లో ప్రతిభా పురస్కారం అందుకున్న ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ మౌలాలి

**-రాజమహేంద్రవరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ లో**

కల్లూరు జూన్ 7 ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి

శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జూన్ 6, 7 తేదీలలో నిర్వహించబడిన 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలు అత్యంత వైభవంగా, సాహిత్య సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా ఘనంగా జరిగాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు అమెరికా, కువైట్ తదితర దేశాల నుండి విచ్చేసిన కవులు, రచయితలు, కళాకారులు, భాషాభిమా నులతో సభలు సాహిత్య సుగంధాలను వెదజల్లా యి.ఈమహాసభలలో ఖమ్మం జిల్లా పెరువంచ జెడ్.పి.హెచ్. ఎస్. ప్రధానోపా ధ్యాయులు శ్రీ మొహమ్మద్ మౌలాలి గారు పాల్గొని "మానవత్వ దీప్తి మౌనమవుతున్న వేళ -- యుగానికి మేల్కొలుపు" అనే కవితను సభా వేదికపై ఆలపించి విశేష ఆదరణ పొందారు. నేటి సమాజంలో క్రమంగా కనుమరుగవుతున్న మానవీయ విలువలను, కరుణను, ప్రేమను, సహనాన్ని, సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తూ ఆయన వినిపించిన కవిత సభికులను విశేషంగా ఆకట్టుకుంది.ప్రాచీన తెలుగు సాహిత్యానికి



చిరస్మరణీ యులైన శ్రీనత కంచెర్ల గోపన్న (భద్రాచల రామదాసు ), మొల్ల , కాసుల పురుషోత్తమ కవి వంటి మహనీయ కవుల వారసులు, ఆధునిక కవులు, రచయి తలు, కళాకారులు, సాహితీ వేత్తలు పాల్గొన్న సభలో మొహమ్మద్ మౌలాలి గారు తన కవితను వినిపించి వారి ప్రశంసలను అందుకు న్నారు. ఆయన కవితలో ప్రతిధ్వనించిన మానవతా సందేశం, సామాజిక చైతన్యం, విలువల పరిరక్షణ అవసరాన్ని పలువురు సాహితీ ప్రముఖులు కొనియాడారు.

తెలుగు భాషా వైభవాన్ని, సంస్కృతిక గొప్పతనాన్ని, మానవీయ విలువల ఆవశ్యకతను ప్రపంచ వేదికపై చాటిచెప్పిన ఆయన కవితకు సభలోని ప్రముఖులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అక్షరాలకు ఆభరణమై, సాహిత్య సౌరభాలను వెదజల్లిన ఈ కవితను గుర్తించిన మహాసభల నిర్వాహకులు మొహమ్మద్ మౌలాలి ని "ప్రతిభా పురస్కారం", జ్ఞాపిక మరియు శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా మహాసభల ముఖ్య అతిథులైన, కె. వి. వి సత్యనారాయణ రాజు, ఈశ్వరి భూషణం మరియు ప్రతాప్ తదితరులు మొహమ్మద్ మౌలాలి సాహిత్య సేవలను అభినందించారు.ప్రపంచ తెలుగు సాహిత్య మహా సభలు తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని ఒకే సాహిత్య వేదికపై సమైక్యంచేయడానికి, భావితరాలకు తెలుగు భాషా గొప్పతనాన్ని అందించడానికి దోహదపడు తున్నాయని వక్తలు పేర్కొన్నారు.ప్రతిభకు పురస్కారం లభించడం గౌరవమైతే, మానవత్వాన్ని మేల్కొలిపే కవితకు లభించిన గుర్తింపు సాహిత్యానికి దక్కిన గౌరవంగా నిలుస్తుంది. మొహమ్మద్ మౌలాలి గారికి లభించిన ఈ ప్రతిభా పురస్కారం ఖమ్మం జిల్లా సాహిత్య రంగానికే గర్వకారణంగా నిలిచింది.

## ప్రపంచ సాహిత్య మహాసభల్లో మహబూబాబాద్ జిల్లా యువకుడికి 'ఉత్తమ కవిత అవార్డు'

**-అంతర్జాతీయ వేదికపై మెరిసిన రాజులకొత్తపల్లి కవి వరిపల్లి అనిల్ కుమార్..**

నెల్లికుదురు జూన్ 7

అంతర్జాతీయ స్థాయిలో జరిగిన ప్రతిష్టాత్మకమైన 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల్లో మహబూబాబాద్ జిల్లాకు అరుదైన గౌరవం దక్కింది. నెల్లికుదురు మండలం, రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన యువ కవి వరిపల్లి అనిల్ కుమార్ అంతర్జాతీయ వేదికపై తన ప్రతిభను చాటి 'ఉత్తమ కవిత అవార్డు' కైవసం చేసుకున్నారు.ప్రపంచంలోని వివిధ దేశాల నుంచే కాకుండా, భారతదేశం నలుమూలల నుండి ప్రముఖ కవులు, రచయితలు, పరిశోధకులు మరియు సాహితీవేత్తలు హాజరైన ఈ మహాసభల్లో అనిల్ కుమార్ రాసిన కవితకు ఈ విశిష్ట పురస్కారం లభించింది. శనివారం జరిగిన




ఘనమైన సభలో దేశ విదేశాల సాహితీ దిగ్గజాల సమక్షంలో ఆయనకు ఈ అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు.ఎందరో లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తలు పాల్గొన్న ఈ ప్రపంచ స్థాయి వేదికపై మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు మండలం మరియు రాజులకొత్తపల్లి గ్రామం పేరును నిలబెట్టడం పట్ల జిల్లా ప్రజలు, సాహితీ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అనిల్ కుమార్ మాట్లాడుతూ...

"ఇంతటి ప్రతిష్టాత్మకమైన ప్రపంచ వేదికపై మన ప్రాంతం పేరును చాటిచెప్పే అవకాశం రావడం నా పూర్వజన్మ సుకృతంగా, నా అదృష్టంగా భావిస్తున్నాను. నా ఈ ప్రయాణంలో నన్ను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ, నా వెన్నంటి నిలిచిన నా కుటుంబ సభ్యులకు, మిత్రులకు, నా గ్రామ ప్రజలకు మరియు శ్రేయోభిలాషులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు."

అంతర్జాతీయ స్థాయిలో అవార్డు సాధించి జిల్లా కీర్తి పతాకాన్ని ఎగురవేసిన వరిపల్లి అనిల్ కుమార్‌కు గ్రామ ప్రజలు, మండల ప్రజాప్రతినిధులు, కవులు మరియు పలువురు సాహితీ అభిమానులు సాదరంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## భూమి వైపు దూసుకొస్తున్న సౌర తుపాను.. రేపటికి జీ3 హెచ్చరిక జారీ!



తక్కువ అక్షాంశాల వద్ద కూడా అరోరా కాంతులు కనిపించే అవకాశం

విద్యుత్ గ్రిడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలపై స్వల్ప ప్రభావం

పెద్ద ఎత్తున నష్టం జరగకపోవచ్చని అంచనా

సూర్యుడి నుంచి వెలువడిన ఒక భారీ సౌర తుపాను భూమి వైపు వేగంగా దూసుకొస్తోంది. ఈ తుపాను రేపు (జూన్ 8) సోమవారం నాటికి భూమిని తాకే అవకాశం ఉందని అమెరికాకు చెందిన నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ (ఛీూాూా) స్పేస్ వెదర్ ప్రిడిక్షన్ సెంటర్ (ూాభ్రాజ) అంచనా వేసింది. ఈ నేపథ్యంలో జీ3 (తీవ్రమైన) స్థాయి జియోమ్యాగ్నెటిక్ తుపాను హెచ్చరికను జారీ చేసింది. జూన్ 9న కూడా జీ2 స్థాయి ప్రభావం ఉండొచ్చని తెలిపింది.

జూన్ 6న సూర్యుడిపై ఉన్న యాక్టివ్ రీజియన్ 4461 నుంచి ఈ సౌర విస్ఫోటనం (కరోనల్ మాస్ ఎజెక్షన్) సంభవించింది. ఇది సెకనుకు సుమారు 1,400 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ సౌర తుపాను భూమి అయస్కాంత క్షేత్రంతో కలిసినప్పుడు జియోమ్యాగ్నెటిక్ తుపాను ఏర్పడుతుంది.

ఈ తుపాను ప్రభావంతో సాధారణంగా ధ్రువ ప్రాంతాల్లో కనిపించే అరోరా కాంతులు (నార్తర్న్, సదరన్ లైట్స్) తక్కువ అక్షాంశాల వద్ద కూడా కనిపించే అవకాశం ఉంది. ఉత్తర భారతదేశం, ఐరోపాలోని కొన్ని ప్రాంతాలు, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో వాతావరణం అనుకూలిస్తే ఈ అద్భుత దృశ్యాలను వీక్షించవచ్చు. అయితే ఉత్తరార్ధగోళంలో వేసవి కారణంగా రాత్రి సమయం తక్కువగా ఉండటం వీక్షణకు కొంత ఆటంకం కలిగించవచ్చు.

జీ3 స్థాయి తుపాను వల్ల పవర్ గ్రిడ్లలో స్వల్ప హెచ్చుతగ్గులు, శాటిలైట్ నావిగేషన్ వ్యవస్థల్లో చిన్నపాటి సమస్యలు, హై-ఫ్రీక్వెన్సీ రేడియో కమ్యూనికేషన్లకు అంతరాయాలు ఏర్పడవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే, పెద్ద ఎత్తున నష్టం జరగకపోవచ్చని అంచనా వేస్తున్నారు. సూర్యుడు ప్రస్తుతం సోలార్ సైకిల్ 25లో చురుకైన దశలో ఉండటంతో ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని శాస్త్రవేత్తలు వివరించారు.

## అన్నం, రొట్టె కలిపి తినొద్దు.. ఆరోగ్యానికి ముప్పేనంటున్న నిపుణులు!



ఒకే భోజనంలో అన్నం, రొట్టె తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం

భారత్‌లో డయాబెటిస్, ఊబకాయం పెరగడానికి ఇదొక కారణం

ఆహారంలో ప్రోటీన్లు, కూరగాయలు తగ్గి కార్బోహైడ్రేట్లు పెరగడమే అసలు సమస్య

ప్లేటులో సగం కూరగాయలు, పావు వంతు ప్రోటీన్ ఉండేలా చూసుకోవాలని సూచన

కార్బోహైడ్రేట్లను పావు వంతుకు పరిమితం చేయాలని నిపుణుల సలహా

భారతీయులు చాలా మంది ఒకే భోజనంలో అన్నం, రొట్టె రెండూ తినడానికి ఇష్టపడతారు. అయితే, ఈ అలవాటే దేశంలో పెరుగుతున్న డయాబెటిస్, ఊబకాయం, గుండె జబ్బులకు ఒక ప్రధాన కారణంగా మారుతోందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అన్నం లేదా రొట్టె ఆరోగ్యానికి హానికరం కాకపోయినా, రెండింటినీ ఒకేసారి అధిక మొత్తంలో తీసుకోవడమే అసలు సమస్యకు మూలమని వారు స్పష్టం చేస్తున్నారు.

గతంలో ఉత్తరాదిలో రొట్టె, దక్షిణాదిలో అన్నం ప్రధాన ఆహారంగా ఉండేది. పట్టణీకరణ పెరిగాక, ఈ రెండు ఆహారాలు ఒకే ప్లేటులోకి చేరాయి. దీనివల్ల భోజనంలో కార్బోహైడ్రేట్ల వాటా విపరీతంగా పెరిగి, ప్రోటీన్లు, కూరగాయలు, పీచుపదార్థాల వాటా తగ్గిపోతోంది. ఇలా అధిక కార్బోహైడ్రేట్లు తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరిగి, ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది క్రమంగా మధుమేహం, ఊబకాయం వంటి సమస్యలకు కారణమవుతుంది.

ఆరోగ్యకరమైన భోజనం ఎలా?

ఆరోగ్యంగా ఉండాలంటే భోజనాన్ని సమతులంగా మార్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వారి సలహా ప్రకారం... మీ భోజనం ప్లేటులో సగం భాగం కూరగాయలు, సలాడ్లతో నింపాలి. మరో పావు వంతులో పప్పు, పనీర్, గుడ్లు, చికెన్ వంటి ప్రోటీన్లు ఉండేలా చూసుకోవాలి. మిగిలిన పావు వంతులో మాత్రమే అన్నం లేదా రొట్టె వంటి కార్బోహైడ్రేట్లను తీసుకోవాలి.

ఆహారాన్ని పూర్తిగా మానేయడం కంటే, పరిమాణంపై దృష్టి పెట్టడం, ప్లేటును సమతులంగా మార్చుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచుకోవచ్చని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా బండారు శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక

-పాధ్యాయుల హక్కుల సాధనకు...
- విద్యా వ్యవస్థ బలోపేతానికి...
- సంఘ నిర్మాణం మరియు ఐక్యతకు...
టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా
- బండారు శ్రీనివాస్



సూర్యాపేట జూన్ 07 ప్రజా వేదిక ప్రతినిధి.

ఈరోజు టిపిటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రాపర్తి రామ నరసయ్య గారి అధ్యక్షా అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో ఈ సమావేశంలో ఈ విద్యా సంవత్సరం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని మరియు పాఠశాలల కుదింపు విషయాన్ని సీఎం గారు తెలియజేసిన విషయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ఎందుకంటే 27 వేల పాఠశాలలు నాలుగువేల పాఠశాలలకు కుదించడం వల్ల గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని తెలియజేశారు పాఠశాలలో నమోదు శాతాన్ని పెంచడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని పాఠశాలను బలోపేతం చేయాలి కానీ విద్యార్థుల సంఖ్య లేదనే సాకుతో పాఠశాలను కుదించడం సరికాదని ఈ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా కమిటీ బండారు శ్రీనివాసును జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు బండారి శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ నిర్మాణం కోసం తన వంతు పాత్రను పోషిస్తానని టి పి టి ఎఫ్ సంఘము యొక్క భవన నిర్మాణానికి నా వంతు సహకారం అందించడమే కాకుండా అందరి సహకారంతో సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలియజేశారు అదేవిధంగా మీ అందరి సహకారంతో సంఘాన్ని మరింత ముందుకు తీసుకపోవడానికి మరియు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ భిక్షం జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న పూర్వ అధ్యక్షులు పుప్పాల రవికుమార్ జిల్లా ఉపాధ్యక్షులు బడుగుల సైదులు ఏ హనుమంతరావు చిరుగాని యాకయ్య కార్యదర్శులు ఎల్పెద్ది సుధాకర్ రెడ్డి నల్లచంద్రారెడ్డి జిల్లా జానయ్య పోతురాజు నరసయ్య పోలిశెట్టి శ్రీనివాస్ దామెర్ల లాలయ్య పూసపల్లి మల్లయ్య తన్నీరు రమేష్ తదితర జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

## ఏడాదికి రూ.2 కోట్ల సంపాదన... అయినా ఆమెకు పెళ్లి కావడంలేదు!

జూన్ 07 ప్రజా వేదిక ప్రతినిధి.

**సింగపూర్‌లో రూ. 2 కోట్ల వార్షిక ఆదాయంతో లీగల్ కౌన్సిల్ గా పనిచేస్తున్న మహిళ**

**12 ఏళ్లుగా పెళ్లి కోసం ఎదురుచూస్తున్న వైనం**

**కాబోయే వరుడికి ఉండాల్సిన అర్హతలపై కఠిన నిబంధనలు**

**సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆమె కథ, షరతులు**

**నెటిజన్ల మధ్య తీవ్ర చర్చకు దారితీసిన ఘటన**



సింగపూర్‌లో లీగల్ కౌన్సిల్‌గా పనిచేస్తూ ఏడాదికి రూ. 2 కోట్లు సంపాదిస్తున్న ఓ 39 ఏళ్ల భారతీయ మహిళ.. తనకు కాబోయే భర్త విషయంలో పెట్టిన కఠినమైన షరతులు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. 27 ఏళ్ల వయసు నుంచే ఆమె తల్లిదండ్రులు సంబంధాలు చూడటం మొదలుపెట్టినా, 12 ఏళ్లు గడిచినా ఆమెకు ఇంకా పెళ్లి కాలేదు. దీనికి ఆమె షరతులే కారణమంటూ ఓ మ్యారేజ్ బ్యూరో నిర్వాహకురాలు పంచుకున్న వీడియో, పోస్టులు నెట్టింట వైరల్ అయ్యాయి.

ఆమె పెట్టిన షరతులు ఇవే:

ఆమె చెప్పిన వివరాల ప్రకారం, తనకు కాబోయే భర్తకు కొన్ని కచ్చితమైన అర్హతలు ఉండాలని స్పష్టం చేసింది.వయసు: 42 ఏళ్లు మించకూడదు.

ఆదాయం: తనతో సమానంగా లేదా అంతకంటే ఎక్కువగా (ఏడాదికి రూ. 2 కోట్లు) ఉండాలి.

వైవాహిక స్థితి: ఇంతకుముందు పెళ్లి అయి ఉండకూడదు. విడాకులు తీసుకున్న వారిని చేసుకుంటే నలుగురూ ఏమనుకుంటారోనని ఆమె తిరస్కరించినట్లు తెలిసింది.

ప్రాంతం: నార్త్ ఇండియన్ అయి ఉండాలి.

నివాసం: ఇప్పటికే సింగపూర్‌లో స్థిరపడి ఉండాలి.

అందం: చూడటానికి 10కి 7 మార్కులు వేసేలా ఉండాలి.ఈ కఠినమైన నిబంధనల వల్లే ఆమెకు సరైన జోడీ దొరకడం లేదని మ్యారేజ్ బ్యూరో నిర్వాహకురాలు అభిప్రాయపడ్డారు. ఈ కథనం సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్ల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు తనకు నచ్చిన వాడిని ఎంచుకునే హక్కు ఆమెకు ఉందని సమర్థిస్తుంటే, మరికొందరు ఇంత కఠినంగా ఉంటే పెళ్లి కావడం కష్టమేనని వ్యాఖ్యానిస్తున్నారు.

## 'సింగ్ గీతం'.. 20 ఏళ్లప్పుడు విన్న కథ, 70 ఏళ్లకు చూస్తున్నా: కమల్ హాసన్

'సింగ్ గీతం' ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన కమల్ హాసన్

20 ఏళ్ల వయసులో విన్న కథ ఇప్పుడు సినిమాగా వస్తోందని వెల్లడి

సింగీతం గారికి ఇప్పటికీ సహాయ దర్శకుడిగా ఉండటానికి ఇష్టపడతానన్న కమల్

రాజ్ కమల్ ఫిల్మ్స్ నిర్మించి ఉంటే బాగుండేదని అనిపించిందని వ్యాఖ్య

ప్యాషన్‌తో సినిమా తీస్తే ఊహించని విజయం వస్తుందని ఉద్ఘాటన



లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో రూపొందిన వెరైటీ కథా చిత్రం 'సింగ్ గీతం'. వైజయంతి మూవీస్, స్వప్న సినిమా బ్యానర్లపై నాగ్ అశ్విన్ నిర్మించిన ఈ చిత్రంలో ఆయాన్, అహల్యా బమ్రూ, శాలిని కొండెపుడి ప్రధాన పాత్రలు పోషించారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. ఈ సినిమా జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో, చెన్నైలో గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకకు యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ ముఖ్య అతిథిగా హాజరై, దర్శకుడు సింగీతంతో తనకున్న అనుబంధాన్ని, ఆయన ప్రతిభను కొనియాడారు.

ఈ సందర్భంగా కమల్ హాసన్ మాట్లాడుతూ, "మాయాబజార్ నుంచి ఇప్పటి సింగ్ గీతం వరకు సింగీతం గారిలో మార్పు లేదు. సినిమా ఆయనతోనే ఉంది. ఇది చాలా అరుదు. నాకు 20 ఏళ్లు ఉన్నప్పుడు ఆయనతో పనిచేయడం మొదలుపెట్టాను. ఆయన సినిమాకు నిర్మాతగా, సహాయ దర్శకుడిగా కూడా పనిచేశాను. చాలా ఏళ్ల క్రితం ఆయన నాకు రెండు కథలు చెప్పారు. ఒకటి 'పుష్పక విమానం'గా వచ్చింది. ఇప్పుడు రెండో కథ 'సింగ్ గీతం'గా రాబోతోంది. అప్పుడు నాకు 20 ఏళ్లు, ఇప్పుడు 70. ఇన్నాళ్లకు ఆ సినిమాను చూడబోతున్నాను. కొన్ని ఆలోచనలు, కథలు టైమ్‌లెస్‌గా ఉంటాయి. సింగీతం గారి కథలు అలాంటివే" అని అన్నారు.

సింగీతంతో తనకున్న బంధాన్ని గుర్తుచేసుకుంటూ, "పుష్పక విమానం సినిమాను ఫైవ్‌స్టార్ హోటల్‌లో, పూర్తిగా ఏసీలో తీశామని గర్వంగా చెప్పుకుంటాం. అలాగే 'ముంబై ఎక్స్‌ప్రెస్' చిత్రాన్ని కూడా ఎంతో ఎంజాయ్ చేస్తూ చేశాం. సింగీతం గారు ఇప్పటి జెన్జీ కంటే ముందుంటారు. ఆయనకు సహాయ దర్శకుడిగా ఉండటానికి నేను ఇప్పటికీ ఇష్టపడతాను. 'సింగ్ గీతం' సినిమాను నేనే నిర్మించిన భావన కలుగుతోంది. ఇది రాజ్ కమల్ ఫిల్మ్స్ నిర్మించి ఉంటే బాగుండేదని అనిపించే చిత్రాల్లో ఒకటి. మూడు నెలల ముందే చెప్పి ఉంటే, నేను కూడా యూనిట్‌లో భాగమై ఉండేవాడిని" అంటూ నవ్వుతూ వ్యాఖ్యానించారు.

సినిమా పట్ల ప్యాషన్ ఉండాలని చెబుతూ, "సినిమా అనేది ప్యాషన్‌తో చేయాల్సిన పని. అలా చేస్తేనే పుష్పక విమానం లాంటి ఊహించని విజయాలు వస్తాయి. ఆ ప్యాషన్‌ను మనం సింగీతం గారి నుంచి నేర్చుకోవాలి. ఈ సినిమాను అంత ప్యాషన్‌తో నిర్మిస్తున్న వైజయంతి మూవీస్, స్వప్న గారికి ధన్యవాదాలు. 'సింగీతం' గారి పేరును చాలామంది 'సంగీతం' అని తప్పుగా పలుకుతారు. కానీ ఈ సినిమాతో ఆ కన్ఫ్యూజన్ పోతుంది. ఇకపై అందరూ 'సింగీతం' అనే సరిగ్గా పిలుస్తారు" అని కమల్ హాసన్ తన ప్రసంగాన్ని ముగించారు